- దేశంలో ఏ రాష్ట్రంలో లేని పథకలు తెలంగాణలోనే..
- బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుంది
- నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశా
- మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి..
- పార్టీ ఇల్లెందు అభ్యర్థి, ఎమ్మెల్యే హరిప్రియానాయక్

## సీతారామ ప్రాజెక్టుతో ప్రతి ఎకరాకూ నీరు అందిస్తా..



పూలుచల్లి ఎమ్మెల్యే హరిప్రియకు స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

టేకులపల్లి, నవంబర్ 25: దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకలు సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణలో ప్రవేశ పెట్టారని, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఇల్లెందు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని పార్టీ ఇల్లెందు అభ్యర్థి, ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా నాయక్ అన్నారు. శనివారం టేకులపల్లి మండలంలోని గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. తొలుత టేకులపల్లి జీపీ పరిధి బీ కాలనీతండాలో పలు కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరగా వారికి కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ప్రేగళ్లపాడు జీపీ పరిధిలోని దుబ్బతండా, పడమటి గుంపు, తెలుగురు, తూర్పుగూడెం గ్రామాల్లో సర్పంచ్ కణితి రమాదేవి, పార్టీ నాయకుడు లక్కినేని శ్యామ్‌బాబు ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే హరిప్రియ మాట్లాడారు. రాష్ట్రంలో పదేళ్లలో రైతులకు, బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేశారన్నారు. కేసీఆర్ నాయకత్వంలో ఇల్లెందు అభ్యర్థిగా మీ ముందుకు వచ్చినని, మరోసారి ఆదరించాలని కోరారు. నియోజకవర్గంలో అభివృద్ధితోపాటు సంక్షేమంలో సీఎం సహకారంతో అనేక బీటీ, సీసీ రోడ్లు నిర్మించినట్లు పేర్కొన్నారు. చెక్ డ్యాంలు, ఇంటింటికీ తాగు నీరు, 24గంటలు ఉచిత విద్యుత్ ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ ఒక్కటే అన్నారు. సీతారామ ప్రాజెక్టు పునర్నిర్మించి ప్రతి ఎకరాకూ నీరు అందిస్తానని, తనను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రూ. 400కే గ్యాస్, ప్రతి కుటుంబానికి రూ. 5లక్షల కేసీఆర బీమా, సౌభాగ్యలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు రూ.3వేల జీవన భృతి, తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి సన్నబియ్యం, ఆసరా పింఛన్లు రూ.5016, దివ్యాంగుల పింఛన్ రూ.6016కు, రైతుబంధు పెట్టుబడి సాయం రూ.16 వేలకు పెంచి ఇవ్వనున్నట్లు వివరించారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం ముత్యాలంపాడు క్రాస్‌రోడ్డు, సులానగర్, శాంతినగర్, సుక్కలబోడు, హన్మతండా, కోయగూడెం, దంతెలతండా, రావులపాడు, కుంటల, టేకులపల్లి గ్రామాలలో నిర్వహించిన ప్రచారంలో స్థానిక ప్రజలు హరిప్రియా నాయక్‌పై పూలుచల్లి ఘన స్వాగతం పలికారు. సులానగర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా రాధ, పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు బొమ్మెర్ల వరప్రసాద్‌గౌడ్, బోడ బాలునాయక్, బానోత్ రామానాయక్, బానోత్ కిషన్‌నాయక్, చీమల సత్యనారాయణ, లక్కినేని శ్యామ్‌బాబు,కంబంపాటి చంద్రశేఖర్‌రావు, ధరావత్ బాలాజీ, ఇస్లావత్ బాలునాయక్, దళపతి శ్రీనివాసరాజు, జాలది అప్పారావు, బాలకృష్ణ, రమేశ్, పాపానాయక్, సర్పంచులు రమాదేవి, సురేందర్, ఉపేందర్‌బాబు, అలియనాయక్, రేణుక, బసవయ్య, భద్రయ్య, పూల్‌సింగ్, శివకృష్ణ, రాజా, కృష్ణ, రవికుమార్, గలక, రమేశ్, శ్రీనివాస్, రైన, నాగభూషనం, సాయికృష్ణ, రాకేశ్, అభినయ్, కిరణ్ పాల్గొన్నారు.



ప్రచారంలో భాగంగా ర్యాలీగా వస్తున్న గ్రామస్తులు, నాయకులు

## బీఆర్ఎస్ గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాలి

టేకులపల్లి, నవంబర్ 25: బీఆర్ఎస్ పార్టీ గెలుపుకు సైనికుల పని చేయాలని ఇల్లెందు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్ వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరిన వారిని కోరారు. శనివారం టేకులపల్లి ఏ కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ నుంచి 30 మంది, సుక్కలబోడు గ్రామానికి చెందిన 20 కుటుంబాలు, సులానగర్ గ్రామ పంచాయతీకి చెందిన వార్డు సభ్యులు శనివారం బానోత్ హరిప్రియ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఆమె గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్‌ను, ఎమ్మెల్యేగా నాపై నమ్మకంతో వచ్చిన ప్రతి ఒక్కరిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని, పార్టీని నమ్ముకున్న వారి సమున్నత స్థానం కల్పిస్తామని తెలిపారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన వివిధ పార్టీల వారు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ భూక్య రాధ, బీఆర్ఎస్ మండల అధ్యక్ష,కార్యదర్శులు బొమ్మెర్ల వరప్రసాద్‌గౌడ్, బోడ బాలునాయక్, నాయకులు బానోత్ రామానాయక్, బానోత్ కిషన్‌నాయక్, చీమల సత్యనారాయణ, లక్కినేని శ్యామ్‌బాబు, కంభంపాటి చంద్రశేఖర్‌రావు, ధారావత్ బాలాజీ, ఇస్లావత్ బాలునాయక్, దళపతి శ్రీనివాసరాజు, జాలది అప్పారావు, భూక్యా బాలకృష్ణ, భూక్యా రమేశ్, భూక్యా పాపానాయక్, పార్టీలో చేరిన వారిలో వార్డు సభ్యులు ధారావత్ కల్యాణి సురేశ్, మాలోత్ మంగీలాల్, లాకావత్ మంగీలాల్, అజ్మీరా జాన్, నాగేశ్వరరావు, నాగేందర్, రవీందర్, వీరన్న, పవన్, సుభాశ్, శ్యామ్, మురళి, రవి, పంతులు, కృష్ణ, అన్వేశ్, రాందాస్, సీతారాం, భీముడు, శివ, కుమార్, బుజ్జి, మాలోత్ బాలాజీ, భీముడు, శ్రీధర్, సంజీవ్, కిరణ్, చిన్న, వీరన్న, ప్రసాద్, విజయ్, మీనా, బద్రు, హనుమ పాల్గొన్నారు.

### వార్డుల్లో ప్రచారం

ఇల్లెందు, నవంబర్ 25:బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియ విజయాన్ని కాంక్షిస్తూ శనివారం పట్టణంలోని 1, 8, 10వ వార్డుల్లో నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికెళ్లి ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో 5వ నంబర్‌పై ఉన్న కారు గుర్తుపై ఓటు వేసి హరిప్రియను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో జబ్బార్, బాస శ్రీను, వసంత్, న్యాయవాది అనిల్, మునాఫ్, రవిశంకర్, రాజు, శివ, సతీశ్, మల్లేశ్, రమేశ్, విక్కీ, నరేశ్ ఉన్నారు.



టేకులపల్లి: గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న హరిప్రియా నాయక్

## బొగ్గుట్టలో ప్రచారంలో దూసుకెళ్తున్న కారు







మాట్లాడుతున్న మడత వెంకట్ గౌడ్, అభ్యర్థి హరిప్రియానాయక్, దివ్యాంగులతో కలిసి పట్టణంలో ప్రదర్శన, ప్రచారంలో పాల్గొన్న ప్రజలు

ఇల్లెందు రూరల్, నవంబర్ 25: ఇల్లెందు నియోజకవర్గంలో రోజురోజుకూ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే ఇన్నేళ్లు అభివృద్ధి చేసుకున్నదంతా నీటిపాలే. అభివృద్ధి చేయాలంటే రాష్ట్రంలో అధికారంలోకి బీఆర్ఎస్ రానుండగా ఇల్లెందులో బీఆర్ఎస్‌కు పట్టం కడితేనే సాధ్యమవుతుంది.. ఎవరెన్ని ప్రలోభాలు పెట్టినా ఓటర్లు గతాన్ని మరిచిపోవద్దు.. అడుగులో అడుగులు వేద్దాం.. హరిప్రియను గెలిపిద్దాం.. ప్రచారం పర్వం ముగిసినట్లే.. ఇక ఓటు గుద్దుడే తరువాయి.. కారు సర్కారుకు ఓటేస్తేనే మనుగడ.. తస్మాత్ జాగ్రత్త.. అంటూ ఇల్లెందు నియోజకవర్గ ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఇల్లెందులో పట్టుసాధించేందుకు బీఆర్ఎస్ అసమ్మతి వాదులు, నమ్మకద్రోహులంతా ఒక్కటయ్యారని, వారి ఉచ్చులో పడితే మునగడం ఖాయమని ప్రజలు పేర్కొంటున్నారు. కాంగ్రెస్ కల్లబొల్లి మాటలకు జాగ్రత్తగా ఉండాలంటున్నారు. ఇల్లెందు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన హరిప్రియనాయక్‌ను గెలిపించాలని బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారం అభ్యర్థిస్తున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియానాయక్ ప్రచారం కోసం ఎక్కడికి వెళ్లినా అక్కడి ప్రజలు బ్రహ్మరథం పడుతూ అడుగులో అడుగులు వేస్తూ స్వచ్ఛందంగా ప్రచారంలో పాల్గొంటున్నారు.

### అలుపెరుగకుండా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియ

నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియ అలుపెరుగకుండా ప్రచారం చేస్తున్నారు. బీఆర్ఎస్ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నారు. కొంతమంది బీఆర్ఎస్ నుంచి బయటకు వెళ్లినా సరే జిల్లా నాయకులు, ముఖ్య నేతలు, పార్టీని నమ్ముకున్న కార్యకర్తలు మాతోనే ఉన్నారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ నుంచి కొన్ని వేల కుటుంబాలు ఐదు రోజుల్లో బీఆర్ఎస్‌లో చేరారన్నారు. మరో రెండు, మూడు రోజుల్లో ముగుస్తుండడంతో మరికొన్ని గ్రామాల కుటుంబాలు గులాబీ కండువాలు కప్పుకునేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఇప్పటికే పలు గ్రామాల్లో గులాబీ జెండా ఎగురుతుండడంతో కాంగ్రెస్ కుదేలవడం ఖాయమని పేర్కొన్నారు. ఎవరెంత మభ్యపెట్టిన, ఫేక్ న్యూస్‌లతో ప్రచారం చేసినా ఆందోళనలకు గురికావద్దని హరిప్రియనాయక్ ఓటర్లను కోరుతున్నారు.

### పట్టణంలో మడత ప్రచారం

పట్టణంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్‌గౌడ్ వార్డుల్లోని యువకులను సమీకరించి ప్రతీ రోజు ప్రచారం నిర్వహిస్తున్నారు. వాడవాడలా తిరుగుతూ ఇల్లెందు మరింత మనుగడ సాగించాలంటే బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియను గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అదే విధంగా కాంగ్రెస్ గెలిస్తే ఇల్లెందు నియోజకవర్గం తిరోగమనంలోకి వెళ్తుందని పేర్కొంటున్నారు. కొంతమంది వచ్చి ప్రలోభాలకు గురిచేస్తారని వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఓటర్లను కోరుతున్నారు.

### ఎవరూ ఆందోళనకు గురికావద్దు ..



ఎవరూ ఎలాంటి ప్రలోభాలు పెట్టినా, భయపెట్టిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఓటర్లు ఆందోళనకు గురికావద్దు. కొంతమంది కూడగట్టుకుని బీఆర్ఎస్‌ను బదనాం చేద్దామని చూస్తున్నారు. ఫేక్ న్యూస్‌లతో సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్నారు. అభివృద్ధి జరిగినా జరుగలేదంటూ ప్రచారం నిర్వహిస్తున్నారు.ఎప్పటి వీడియోలో ఇప్పుడు తీసుకువచ్చి సోషల్‌మీడియా వేదికగా చేసుకుని ప్రజలను తికమకపెడుతున్నారు. ఇవన్ని అధిష్టానం దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకెళ్తున్నాం. గెలిచే సత్తా లేక డొంక తిరుగుడు దారిని కొంతమంది ప్రబుద్ధులు ఎంచుకుంటున్నారు. వీరందరికి సార్వతిక్ర ఎన్నికల్లో గట్టిగా సమాధానం చెప్పాలి.

**- ఇల్లెందు బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్**

### మారోమారు మాకు ఎమ్మెల్యే హరిప్రియనే



బీఆర్ఎస్ ప్రచారంలో మహిళలే అత్యధికంగా పాల్గొంటున్నారు. మాకు మరోమారు ఎమ్మెల్యేగా బానోత్ హరిప్రియనాయక్‌ను చూడాలని ఉంది. 50 ఏళ్లుగా ఎంతోమంది నాయకులు ఎమ్మెల్యేగా ఉన్నా.. అభివృద్ధి, సంక్షేమ పథకాలు మాత్రం అందించింది లేదు. హరిప్రియనాయక్ హయాంలో అందాయి. నేడు గ్రామాల రూపురేఖలు పూర్తిగా మారాయి. అన్ని సదుపాయాలు, సౌకర్యాలు సమకూరాయి. రోడ్డు, రవాణా వ్యవస్థ మెరుగుపడింది. ఈ నెల 30న బీఆర్ఎస్‌కు ఓటేసి కాంగ్రెస్‌కు ఇంటికి సాగనంపుతాం.

**- పూనెం లింగమ్మ, ఎంపీటీసీ, ఒడ్డుగూడెం, ఇల్లెందు మండలం**

### కాంగ్రెసోళ్లు ఏం చేశారని ఓట్లు అడుగుతున్నారు



కాంగ్రెస్ నాయకులు ఏం చేశారని మా గ్రామానికి వచ్చి ఓట్లు అడుగుతున్నారు. ఇన్నేళ్ళుగా పట్టించుకోని వారు ఇప్పుడు పట్టించుకుంటారా. వారి పాలనలో కనీస అవసరాలపై దృష్టిసారించ లేదు. ఎన్నికలకు ముందు రావడం, ఓట్లు అభ్యర్థించడం, గెలిచాక మరిచిపోవడం కాంగ్రెస్ నాయకులకు పరిపాటిగా మారింది. సీఎం కేసీఆర్ వద్దకెళ్ళి ప్రజా సమస్యలను చెప్పి నిధులను మంజూరు చేయించి గ్రామాలను అభివృద్ధి చేయించిన ఘనత కేవలం ఒక్క హరిప్రియకే దక్కుతుంది. మా మదిలో హరిప్రియ తప్పా వేరే వారు లేరూ..రారూ.. నాతో పాటు మా ఊర్లోని ఓట్లు అన్ని హరిప్రియకే.

**- మల్సూర్, బీఆర్ఎస్ నాయకుడు, పోలారం, ఇల్లెందు మండలం**